
# నీరూపం — నాతెలివి




## ఇల్లిందల సరస్వతీదేవి

"పంతులమ్మగారూ! ఎక్కడున్నారు?" అడుగగా సూర్యారావు శివాజీ ప్రసాద్ ఎదురుగా టేబుల్ మీద ఉన్న ఫ్రేములో పిక్చర్ ... కాఫీ కప్పును చేతులో పట్టుకుని వెళ్ళాడు (కేలెండరు బొమ్మ) దృష్టి నిలిపాడు మనసులో మాత్రం దేవి వెతుక్కో-వటం మొదలు పెట్టాడు.

సాయంకాలము అయిన ... పడింది. ప్రొద్దు ... లక్షణాంతు ప్రకృతి పొందిపట్టుకుంది.

కాంతి కవిత్వమయిన చూపులతో

భవానీప్రసాద్ నిశ్చింతగా కూర్చున్నాడు. ఆ ఉదయం కారులో బయలుదేరి కలకత్తాం వెనుక తిరిగిచూస్తుంటే నవాబులే మున్నట్టు నిలబడ్డ రాజభవనాల తరువాత అతడికి మతిపోయినంత పనైంది.

"నేను విన్నది నిజమేనా?" ఆమె దృష్టిమంతి మళ్ళించుకుంటూ అడిగాడు.

"అక్షరాలా లేకపోతే ఇక్కడికెందుకు వస్తాము?" పెదవులలోనుంచికొంచెం తలం తొంగిచూస్తున్నది. జరిగినదానికి పశ్చాత్తాపము ఎక్కడా కనబడలేదు.

అతడికి దుఃఖము అలలు అలలుగా పొంగి ఉవ్వెత్తున పైకిలేచింది. ఆమె ఎదురుగా నిలబడ్డాడు కానిచూపులుఎటో తిరుగుతున్నాయి. గతం చెదురుమదురుగా కళ్ళముందర తిరుగుతోంది.

తలఅదిమా బరువుగా నిట్టూర్చి 'వస్తానంటూ' ఏదోపనుందన్నట్టుగా గొణుక్కుంటూ బైటికినడిచాడు. కారులో కూర్చుని నిమ్మళంగా తలుపువేసుకుంటూ "వకీలు మురహరిరావుగారింటికి పోనీ" అన్నాడు

కారుడ్రైవరు తెల్లబోయి "ఎక్కడికి బాబూ?" అడిగాడు భయపడుతూ.

"హోటల్ మిడిల్ వందులోకి" జేబులన్నీ తడుముకుని సిగరెట్ వెలిగించాడు.

వకీలుతో ఏవిషయమూ దాచకుండా చెప్పి "ఏముందా ఆశ ఉన్నదా?" అడిగాడు తలవంచుకుని.

"ఇద్దరు స్నేహితులంపెదుట నవాబ్ తేస్తూ అంతపని చేసిందంటున్నారు. పైగా పోలీసు స్టేషన్కు స్వయంగా వెళ్ళి చెప్పవచ్చిందంటున్నారు. బాగా ఆలోచించి గాని చెప్పలేను. రేపు ఈ పూటరండి" తేల్చిచెప్పాడు వకీలు.

భవానీప్రసాదు ఇంటికి వచ్చాడు. భోజనం సహించలేదు. పడుకుని లేచే అప్పటికి సుహాంజలి ఎదురుగా నిలబడ్డ ఉంది.

భవానీప్రసాద్ పెద్దఎత్తున వ్యాపారం చేస్తూ ఆ సమయంలోనే పొందాడు. కలకత్తా, మద్రాసు నగరాలు నెలకొకసారి తిరుగుతూ ఉండేవాడు ఒకసారి కలకత్తాలో అతడు ఒక పెద్ద హోటల్లో దిగినప్పుడు అర్ధరాత్రివేళ ప్రక్కగదిలో నుంచి ఏడుపు వినబడింది. భవానీప్రసాద్ గదిలోనుంచి బైటికివచ్చి చూశాడు. ప్రక్కగదితలుపులు ఓరగా వేసిఉన్నాయి తలుపులునెట్టుకుంటూ లోపలికివెళ్ళటానికి అతడికి ధైర్యంచాలలేదు కొంతసేపు ఆలోచించి చూస్తూ ... లోపలికి వెళ్ళిపోయాడు

మరునాడు ఉదయం ఎనిమిదిగంటలకు భవానీప్రసాద్ తన గదిలోనుంచి బైటికి రాగానే వేషభాషలవల్లనే యవ్వనంలో ఉన్న ఇరవైఏళ్ళ పడుచు కనబడ్డది అతనిని చూడగానే తలవంచుకుని లోపలికి వెళ్ళిపోయింది. భవానీప్రసాద్ కాఫీ టిఫిన్ తెచ్చిన బాయ్నడిగి ఆమెను గురించిన సమాచారమంతా సేకరించాడు. ఆమె పేరు సుహాంజలి. ఆమెను తండ్రితీసుకు వచ్చి వదిలిపెట్టి చెప్పకుండా వెళ్ళిపోయాడు. మధ్యాహ్నానికి భవానీప్రసాద్ ధైర్యంచేసి ఆమె గదిలోకివెళ్ళి కాఫీ టిఫిన్ ఆర్డరుచేసి సంభాషణలోకి దిగాడు ఆ సాయంత్రానికల్లా ఒకయిల్లు అద్దెకు తీసుకుని హోటలువదిలిపెట్టారు ఇద్దరూ

సుహాంజలిని చూసినక్షణంలో భవానీప్రసాద్ కళ్ళు జిగేలుమన్నాయి. ముక్కున రంగు లేహవ్వాయి. ఒక మహాశిల్పి చెక్కిన శిల్పంలా ఉన్నది ఆమె. భవానీప్రసాదు మొదటచూడగానే ఆమె పారశీకదేశపువన్నదో అనుకున్నాడు. అతడు అవివాహితుడే కానిబ్రహ్మచారి మాత్రం కాదు. అటువంటి అపూర్వసౌందర్యాన్ని అతడంతకు పూర్వము చూసి ఎరగడు. రోజులు నిమిషాలమాదిరి అతడికితెలియకుండా గడిచిపోయాయి.

భవానీప్రసాద్ కలకత్తాలో చూసుకోవలసినపని వారం రోజుల్లోనే ముగిసిపోయింది. కానిఅతడు రెండునెలలయినా అక్కడినుంచి కదలలేక పోయాడు. అప్పటికి పదిసార్లైనా ఉత్తరాలు బొంబాయినుంచీ మద్రాసునుంచీవచ్చాయి అతడికి కలకత్తావదిలిపెట్టి వెళ్ళక తప్పలేదు. సుహాంజలిని వదిలిపెట్టి వెళ్ళాలని లేదు. కానివెంట తీసుకు వెళ్ళటానికి వీలులేనిపరిస్థితి. అతని విలాస జీవితానికి ఎక్కడికక్కడ అందగత్తెలైన యువతులున్నారు. కానిభవానీప్రసాద్సుహాంజలిని వదిలిపెట్టి వెళ్ళటానికి సంకోచించటం మొదలుపెట్టాడు అతడికి తనతో గడిపిన ప్రేమను గురించి యోచించే అలవాటులేదు. కాని సుహాంజలిని మరిచిపోలేకుండా ఉన్నాడు.

భవానీప్రసాద్ ఎంత ప్రలోభడయినా వాళ్ళకోసం తనవ్యాపారాన్ని దెబ్బతీసి


నూతన సంవత్సర శుభాకాంక్షలతో


నిన్నే వ్యాపారం కలవాడు కాదు; మనుమ నెతుకుతు లాగుతున్నా నమ్మకమయిన నౌకరివుంది, మనుమరాలికి తగినఏర్పాటు చేసి బొంబాయి ప్రయాణమయ్యాడు.

కొంత కాలంపాటు మద్రాసు బొంబాయిల్లోతిరిగి వ్యాపారం చూసుకుని కలకత్తా వచ్చేటప్పటికి విందుగర్వంతో మనుమరాలు ఎదురుగా వచ్చేది. అతడు కలకత్తాలో ఉండగానే రాణి పుట్టింది. అతడు మదరాసు వెళ్ళినా, బొంబాయి వెళ్ళినా పదిరోజులకే పనులన్నీ ముగించుకుని తిరిగి వస్తున్నాడు. రాణిని చూడగానే అతని హృదయం పొంగటం మొదలు పెట్టింది.

రాణిమూడుమూరులాతల్లి విదిలించి తండ్రిని వదిలిపెట్టకుండా కూడా తిరిగేది భవానీప్రసాద్ మనుమరాలు మధ్య కూర్చుని నవ్విస్తూ, మురిపిస్తూ. ఉండేది.

"మమా, రాణిదంతా నీ రూపమే" తనివితీరా ముద్దాడేవాడు భవానీప్రసాద్.

"రాణిదంతా మీ తెలివే" అనేది మనుమరాలు తాతబుగ్గలు నిమురుతూ.

"పిరూవం—నాతెలివే" గంగలా నవ్వేవాడు భవానీప్రసాద్.

అనుకోకుండా పదేళ్ళ రాణి ఒకనాటి తెల్లవారుజామున తల్లిలేనిదయి పోయింది. మానసికంగా క్రుంగిపోయిన భవానీప్రసాదు రాణిని తనకంటిలో పాపలా కాపాడుతూ పెంచాడు. తల్లీతండ్రీ తనే అయి తనవెంట తిప్పుతూ ఉండేవాడు.

ప్రాణంతో ప్రాణంలా చూసుకున్న రాణి తనకమ్మకప్పి ఎంతపని చేసింది!

భవానీప్రసాద్‌కు కం గిర్రున తిరగటం మొదలుపెట్టింది. డబ్బును మంచి నీళ్ళలా ఖర్చుచెయ్యటం—విలాసంగా తిరగటం అలవాటు చేసుకున్న రాణి తండ్రి చేసిన పెళ్ళి ప్రయత్నాలన్నీ విఫలం చేసింది. ప్రతిరోజూ సాయంత్రం కారు తీసుకుని వెళ్ళిపోతుంది ఏ అర్థరాత్రికో ఊగుతూ వస్తుంది.

రాణి పిటపిటలాడే యవ్వనంతో ఉంది. చేతినిండా డబ్బుంది. స్వేచ్ఛగా తిరగటానికి అలవాటుపడింది. భవానీప్రసాదు ఆమెను అలా వదిలిపెట్టలేదు. వదలక ఏమిచెయ్యలేక—

జీవితంలో జరిగిన సంఘటనలు ఒకదానితరువాత ఒకటి పిక్చర్లలా అతని కళ్ళఎదుట తిరగటం మొదలుపెట్టాయి. ఎన్నడూ ఎరుగని అధైర్యం అతని పిరికితుణ్ణి చేస్తున్నది. భయంతో గజగజ వణకటం మొదలుపెట్టాడు.

రైలుస్టేషనులో బమ్మ స్టాండులో నేర్పుగా జేబులుకొట్టి పట్టుబడకుండా తిరుగుతున్న భవానీప్రసాద్ పాతికేళ్ళ వయసులో చందూలాల్ కంపెనీలో నౌకరుగా కుదిరాడు. కలకత్తానగరంలో ఒంటరిగా ఉంటూ చేస్తున్న వ్యాపారం అభివృద్ధి చెందటం మొదలుపెట్టింది. అతడు ఏడాదికొకసారి ఉత్తరహిందూస్థాన్ వెళ్ళి ఒక పదిరోజులు తనభార్యా పిల్లలతో గడిపి వచ్చేవాడు. తనకోసరం అక్కడినుంచి తరలించితే తనవాళ్ళు అన్నలు మాయం చేస్తారని అతని భయం. చందూలాల్ ఊళ్ళోలేనప్పుడు భవానీప్రసాద్ వ్యవహారమంతా చక్కబెట్టేవాడు. ఒకసారి చందూలాల్ కలకత్తా చుట్టుపక్కల పడవమీద ప్రయాణం చేస్తున్నప్పుడు అతనికి తెలియకుండా భవానీప్రసాదు వెనకగుండా వెళ్ళి నిద్రలో ఉన్న చందూలాల్‌ను నీళ్ళల్లోకి తోసేశాడు. అతడు చనిపోయినట్లు నిర్ధారణ చేసుకుని వ్యాపారమంతా చేత చిక్కించుకున్నాడు. సంవత్సరం తిరక్కుండా మదరాసు బొంబాయి నగరాలలో కూడా వ్యాపారం సాగించటం మొదలుపెట్టాడు—

భవానీప్రసాద్ దేహం జలదరించింది. వందరూపాయల నోట్ల కట్టలకుకట్టలు అతని కళ్ళఎదుట నాట్యం చెయ్యటం మొదలుపెట్టాయి.

మూడు మహానగరాలలో వ్యాపారం చేస్తున్నా అతనికి తృప్తి కలగలేదు. కొంతమందిని కూడగట్టుకుని దొంగనోట్లను ముద్రించటం మొదలుపెట్టాడు. అయినా పాగుకొంగ్రవర అంతవరకూ అతడు అనుకున్నది సాధించటమేగాని అపజయమన్నది ఎరుగడు. క్రౌర్యమూ, కాఠిన్యమూ ముఖంలో కొట్టవచ్చినట్లున్నా

నూతన సంవత్సర శుభాకాంక్షలతో



విజయలక్ష్మి అతనిని వెనకనుండి వదలకుండా వెన్నాడుతూ ఉండేది.

సుమాంజలిని చూసిన తరువాత అతనిలో మార్పు కలగటం మొదలుపెట్టింది. ఆమె సౌందర్యమూ, లాలిత్యమూ అతనిని మనిషిని చేశాయి. ప్రేమ అంటే ఏమిటో తెలిసింది. రాణి పుట్టగానే అతనిలో మమకారం వాత్సల్యం పెల్లుబికి ప్రవహించింది. ఒక దశాబ్దంలో క్రూరుడూ, కఠినుడూ అయిన భవానీప్రసాద్‌లో కూడా ఇంత మమకారం ఉన్నదా అనిపించేటట్టుగా మారిపోయాడు. సుమాంజలి చనిపోయిన తరువాత అతడు నిస్తేజుడై పోయాడు. ఆమె మీది ప్రేమ కూడా రాణి పై పెంచుకొన్నాడు. అతడు పగలంతా ఎక్కడ తిరిగినా పడుకోబోయేముందర సంతోషంతో గంతులువేసే రాణిని ఒక్కసారి అలా చూసి పక్కమీద ఒరిగిపోయేవాడు.

అతనికి జీవితంలో మిగిలింది ఒక్క రాణియే. కోరినంత ధనం సంపాదించాడు. చేతనైనంతవరకూ అమాయకులను మోసగించాడు. ప్రభుత్వం కళ్ళు కప్పాడు. ధనకాంక్షతో చేయరానిపనులు చేశాడు.

ఇప్పుడు రాణి అతనిని మోసగించింది. అతని పరువు తీసింది. బజార్లో నిలబెట్టింది.

ఆ నాడు తెల్లవారకముందే మిత్రుడు ముకుందరావు వచ్చాడు రాణి సంగతంతా చెప్పాడు.

రాణి హోటల్ కరోనేషన్ మేనేజర్‌తో వుండగా శ్రీమన్నారాయణ్ చూశాడట. మరునాడు రాణి కనపడనప్పుడు ఆమెతో కూడా దాసరి ఆగకుండా మసలు కోకపోతే నీ పరికం అనుభవించాల్సివస్తుందని బెదిరించాడట. రాణి వినకపోవటంతో అతడితో స్నేహంగా మళ్ళీ తిరగటం మొదలుపెట్టిందట. దానితో అతడికోసం పోయి మామూలుగా రాణితో తిరుగుతున్నాడట. ఒకనాడు రాణి అతడికి కాఫీలో విషం కలిపియిచ్చి అతని స్నేహితుల ఎదుట "నాతో ఆ నాడు తగాదా పెట్టుకున్న ఫలితం అనుభవించు" అని కసిగా అరిచిందట. మామూలుగా కాఫీ తాగిన శ్రీమన్నారాయణ్ స్నేహితులు ఉల్లాస కలవరంలో మునిగిపోయారట. "కాసేపటిలో చస్తావు" అని అరిచిందట రాణి. ఆమె మాటలు వాళ్ళు లెక్క చెయ్యలేదు కాని ఆ పదార్థానికి నిజమయ్యాయి. కసితీరిన రాణి తానే పోలీసులకు చెప్పి-పట్టుబడిపోయింది.

భవానీప్రసాద్ పెదవులమధ్య సిగార్ కాలి మసి అయిపోయింది.

"సుమాంజలి ప్రతిరూపం-నా తెలివి రాణిలో వున్నాయని అనాదిగా మురిసిపోయాము. దాని పర్యవసానము చూడటానికి ఈ నాడు నీవు లేవు. నేనొక్కడినే మిగిలాను."

ఎర్రబడ్డ అతడి కళ్ళనుండి అశ్రువులు ధారలు కట్టాయి.

ఆ రాత్రి భోజనం లేకుండా రెండు సిగరెట్ పాకెట్లు కాల్చేసి ఆ పడకకుర్చీలో అట్లాగే మాగన్నులో గడిపాడు.

మరునాడు ఉదయం ఎనిమిదిగంటలవుతూనే వకీలు మురహరిరావు భవానీప్రసాదుకు ఫోను చేశాడు.

"మీరు ఇక్కడికి వస్తానన్న వేళ దాటింది. బయలుదేరుతున్నారా?"

"లాభం ఏమయినా వుంటుందా?" తడి ఆరిన గొంతుతో ప్రశ్నించాడు భవానీప్రసాదు.

"రాత్రంతా ఆలోచించి ఆలోచించి ఉపాయాలు వెతికాను. త్వరగా రండి. దీనికి మీరొక ఫీజు ఇచ్చినా తక్కువే" ఉత్సాహంతో మ్రోగిందతని కంఠం.

"అలాగే-అలాగే" అన్నాడు భవానీప్రసాద్. కాని అతడు కుర్చీలోనుంచి లేవలేకపోయాడు.

లోకాన్ని భ్రమింపచేసే అందం, లోకాన్ని మాయచేసే తెలివి రెండూ ఒక వ్యక్తిలో మూర్తీభవించి ఘోరమయిన పాపాలకు మూలకారణాలయ్యాయి.

సుమాంజలిలోని సౌందర్యం ఆమె పోలి పుట్టిన రాణిలో ఎందుకు ఉండాలి?

సుమాంజలిని చూసినప్పటినుండీ తనలోని దానవుడు నశించి మానవుడు మేల్కొన్నాడు.

తిరిగి దానవత్వం మేల్కొలిపే లోపం పటమా?

అతని ఆలోచనలు తెగలేదు. గంటలు నిమిషాల మాదిరిగా గడిచిపోతున్నాయి.

జగచ్చక్షువు చరచర పైకి ఎక్కుతున్నాడు. ★


Phone No : 75358

ASHOK Agencies

PHARMACUTICAL DISTRIBUTORS

Distributors For :

ASHOK PHARMACUTICALS

A. V. E. C. VITAMINS

MADRAS — 3

27-23-229 Gopala Reddy Road, Governerpet

Vijayawada-2